నేడు కురుమూర్తి సన్నిధికి సీఎం రేవంత్

డీఐజీతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

మూసాపేట/దేవరకద్ర రూరల్/చింతకుంట, నవంబర్ 9 : కురుమూర్తి స్వామి దర్శనానికి ఆదివారం సీఎం రేవంత్ రెడ్డి వస్తున్నారు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరుకానున్నారు. ఈ సందర్భంగా ఆల యాభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేయనున్నారు. ఉదయం 10గంటలకు ఇంటినుంచి రోడ్డు మార్గాన బయలుదేరి 12గంటలకు ఆలయానికి చేరు కోనున్నారు. మధ్యాహ్నం 12:30 గంటలకు గుట్ట వైపే ఎలివేటెడ్ కారిడార్ ఘాట్‌రోడ్డు నిర్మాణం, ఆలయా భివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి తెలిపారు. 1గంటలకు స్వామిని దర్శిం చుకొని తిరిగి బయలు దేరి ఇంటికి 3గంటలకు చేరుకుంటారు. పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను డీఐజీ, అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరి శీలించారు.

శాశ్వత తాగునీటి పరిష్కారం

దేవరకద్ర రూరల్(చిన్న చింతకుంట), నవంబర్ 9: కురుమూర్తి స్వామి దేవస్థానం వద్ద భక్తుల తాగునీటి అవసరాలకు ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి, ఆలయ పాలక మండలి చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి శనివారం మిషన్ భగీరథ ద్వారా 200 కేఎల్ సంపు నిర్మా ణానికి పూజలు చేసి పనులు ప్రారం భించారు.

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది

ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

పాలమూరు, నవంబర్ 9: ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైనదని మహ బూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం జెడ్పీ సమావేశ మందిరంలో ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉర్దూ దినోత్సవాన్ని పురస్కరిం చుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లా డారు. విద్యార్థుల భవి ష్యత్‌లో బంగారు బాటలు వేసే అవకాశం కేవలం ఉపాధ్యా యులకు మాత్రమే ఉంటుందన్నారు. అనంతరం ఉర్దూ ఉపాధ్యా యులను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో మైనార్టీ ఫైనాన్స్ కార్పోరే షన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, ఖాజా కుతుబుద్దీన్, షకీల్‌అహ్మద్‌అన్సారి, మహ్మద్ నజా మ్ముద్దీన్, అబ్దుల్‌సలాంఖాన్, నయాంసిద్ధిఖీ, ఏఎంవో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మయూరి పార్కులో వనమహోత్సవం

మహ బూబ్‌నగర్, నవంబర్ 9: గౌడ సంఘం కమ్యూనిటీ భవన నిర్మాణానికి సహకరిస్తానని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి హామీ ఇచ్చారు. శనివారం జిల్లా గౌడ్ సంఘం ఆధ్వర్యంలో మయూరీ నర్సరీలో ఏర్పాటు చేసిన కార్తీక వనమహోత్సవ భోజన కార్యక్రమానికి ముఖ్య అతి థిగా హాజరై మాట్లా డారు. ఈ సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆలరించాయి. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్ గౌడ సంఘం సభ్యులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

మాడిపై మానిప్లేట్‌తోనే జీహెచ్‌ఎంలకు ఇక్కట్లు

- టీఎస్‌జీహెచ్‌ఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు రాజభానుచంద్రప్రకాశ్

మాట్లాడుతున్న టీఎస్‌జీహెచ్‌ఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు చంద్రప్రకాశ్

మహబూ బ్‌నగర్ విద్యావిభాగం, నవంబర్ 9: జీహె చ్‌ంల పదోన్నతులు, బది లీ ప్రక్రియలో కొంతమంది వారి కున్న అధికార బలం, రాజ కీయ పలుకుబడితో పైన తుది బితాను మాడిపై మాని ప్లేట్ చేయడంతోనే ఉమ్మడి పాలమూరులో కొంతమంది జీహె చ్‌ంలు ఇబ్బంది పడాల్సి వచ్చిందని తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ హెచ్‌ఎంల సంఘం అధ్య క్షుడు రాజ భానుచంద్రప్రకాశ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఆర్వీఎం సమావేశ మందిరంలో నిర్వహించిన టీఎ స్‌జీహె చ్ ఎంఏ జిల్లా కౌన్సిల్ సమావేశానికి ముఖ్య అతి థిగా హాజరై మాట్లా డారు. తాత్కాలిక ప్రయోజనాల కోసం కొంతమంది అధికారబలం, రాజకీయ పలుకుబడితో పైనలైన తుది జాబితాను మాడిపై మ్యాని ప్లేట్ చేశారని ఆరోపించారు. సమావేశంలో రాష్ట్ర కోశా ధికారి తుకారం, రంగారెడ్డి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కృష్ణ, గిరి ధీ, మాజీ జిల్లా అధ్య క్షుడు వెంకట్రా మ్‌రెడ్డి, మహ బూబ్‌నగర్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అనంతప్ప, జగదీశ్‌కుమార్, కోశాధికారి అబ్దుల్‌హక్, వెంకటాజీ, శ్రీనివాసులు, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కార్తీక వనభోజనం

ఉసిరి చెట్టుకు పూజలు చేస్తున్న మహిళలు

మహ బూ బ్‌నగర్ అర్బన్, నవంబర్ 9: జిల్లా కేంద్రంలోని బీకే రెడ్డి కాలనీలో పాల మూర్‌రెడ్డి సేవా సమితి మహ హిళా విభాగం ఆధ్వర్యంలో శనివారం కార్తీక వన భోజనం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు సామూ హికంగా గోవింద నామాలతో ఉసిరిచెట్టుకు పూజలు చేశారు. అనంతరం వనభోజన విషిష్టత, దానివల్ల మానవ మనుగడ, వృక్ష సంపద, వనాలు చేసే మేలుగురించి వివరించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అనిత, సేవా సమితి మహిళా విభాగం అధ్య క్షురాలు, కార్యదర్శి సరస్వతి, స్వరూప, శోభ, వనజ, శశికళ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

కావలెను
★నిరుద్యోగ యువతి, యువకులకు జీవితంలో ఆర్థికంగా స్థిరపడే గొప్ప వ్యాపార అవకాశం (పార్ట్ టైం/ఫుల్ టైం) కలదు. ఆసక్తి గల వారు వెంటనే సంప్ర।సెల్: 6281742143
NTK-335017

WANTED
★Supervisors, Sales Exicutives, Team Leaders, Dealers for a Car & Bike Polish Company. Free Room & Cooking facility. Ph: 8019399008.
NT-339365-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

కచ్చిత మైన సమాచారం సేకరించాలి

- మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేందిరబోయి
- సమగ్ర కుటుంబ సర్వేపై వీడియో కాన్ఫరెన్స్

జిల్లా వివరాలు నివేదిస్తున్న కలెక్టర్ విజయేందిరబోయి, అధికారులు

సింగారంలో సర్వేను పరిశీలిస్తున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

మహ బూబ్‌నగర్ కలెక్టరేట్, నవంబర్ 9: సమగ్ర కుటుంబ సర్వేలో ప్రజల నుంచి కచ్చిత మైన సమాచారం సేకరించాలని కలెక్టర్ విజయేందిరబోయి సూచించారు. శనివారం జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సర్వే బుక్‌లెట్‌లో పొందుపర్చిన అన్ని అంశాలపై సమగ్ర అవగాహనతో ముందుకుసాగాలని సూచించారు. సర్వే ప్రక్రియను సూపర్ వైజర్లు, మండల ప్రత్యేకా ధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ప్రతిరోజూ సర్వేపై నివేదిక సమర్పించాలని సర్వే పూర్తయిన ఫారాలను ఎప్పటికప్పుడు కంప్యూటర్లో నమోదు చేయాలని సూచించారు. డేటా ఎంట్రీ పూర్తయిన సర్వే ఫారాలను జాగ్రత్తగా భద్రపర్చాలన్నారు. ప్రజలు సర్వే సిబ్బందికి సహకరించి సమాచారం ఇవ్వాలని కోరారు. ఎలాంటి సందేహాలు ఉన్నా ఎంపీడీవో, తాసీల్దార్ దృష్టికి తేవాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు శివేంద్రప్రతాప్, మోహన్‌రావు, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, డీఆర్డీవో నర్సింహులు, ముఖ్య ప్రణా ళి అధికారి రవీందర్, మండల ప్రత్యేకా ధికారులు పాల్గొన్నారు.

ఉప ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్

సమగ్ర ఇంటింటి సర్వేను పకడ్బందీగా నిర్వ హించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాలు జారీ చేశారు. శనివారం ఆయన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్, అధికారులకు పలు సూచనలు చేశారు. క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. సమావేశంలో సీఎస్ శాంతి కుమారి, ప్రధాన కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, రాష్ట్ర, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సమగ్ర సర్వేను పరిశీలించిన పేట కలెక్టర్

నారాయణపేట రూరల్, నవంబర్ 9 : మండలంలోని సింగారం గ్రామంలో కొనసాగుతున్న సమగ్ర కుటుంబ సర్వేను కలెక్టర్ సిక్తాపట్నాయక్ శనివారం పరిశీలించారు. గ్రామంలోని ఓ ఇంటి వద్ద జరు గుతున్న సర్వేను పర్యవేక్షించారు. కలెక్టర్ సమ క్షులో ఎన్యుమరేటర్ సర్వే ఫారంలో కుటుంబ సభ్యుల వివరాలను నమోదు చేశారు. ఎలాంటి తప్పులు లేకుండా వివరాలను నమోదు చేయాలన్నారు. ఎంపీడీవో సుదర్శన్, సర్వే సిబ్బంది ఉన్నారు.

ఇంటింటి సర్వే పరిశీలన

జడ్చర్ల, నవంబర్ 9: కుటుంబ సర్వే వివరాల సేకరణ కార్యక్రమం శనివారం నుంచి మండలంలో ప్రారంభమైంది. ఈ సందర్భంగా శనివారం చిట్టబోయిన్‌పల్లిలో నిర్వహిస్తున్న సర్వేను అదనపు కలెక్టర్ మోహన్‌రావు పరి శీలించారు. అదనపు కలెక్టర్ వెంట తాసీల్దార్ బ్రహ్మం గౌడ్, ఎల క్ష్ నాయబ్ తాసీల్దార్ మహబూ బ్‌అలీ, కార్యదర్శి మహేశ్వరి ఉన్నారు.

పేటలో ప్రారంభమైన సర్వే

నారాయణ పేట టౌన్, నవంబర్ 9 : జిల్లాకేంద్రంలో శనివారం కుటుంబ సర్వే ప్రారంభమైంది. పట్టణంలోని 24 వార్డులో 89 మంది ఎన్యుమరేటర్లు, 10 మంది సూపర్ వైజర్లు సర్వేలో పాల్గొంటున్నారు. అధికారులు ఇంటింటికీ వెళ్లి కుటుంబసభ్యుల వివరాలు సేకరించారు. పలు వార్డుల్లో సర్వేను మున్సిపల్ కమిషనర్ సునీత పరి శీలించారు.

తప్పుల్లేకుండా సర్వే నిర్వహించాలి

మాగనూరు, నవంబర్ 9 : సమగ్ర కుటుంబ సర్వేలో అధికారులు తప్పులు లేకుండా వివరాలను సేకరించాలని ఎంపీడీవో రహ్మ తుల్లా తెలిపారు. శనివారం మండలకేంద్రంలో సర్వేను ఆయన తనిఖీ చేశారు. కార్య క్రమంలో పంచాయతీ కార్యదర్శి తిమ్మప్ప, ఆనం డ్‌గౌడ్ పాల్గొన్నారు.

గ్రామాల్లో ఇంటింటి సర్వే

మిడ్జిల్, నవంబర్ 9: ఇంటింటి సర్వే నిర్వహిస్తున్న అధికారులకు ప్రజలు సహకరించాలని తాసీల్దార్ రాజు, ఎంపీడీవో గీతాంజలి అన్నారు. శనివారం మండల కేంద్రంతో పాటు బోయిన్‌పల్లి, వాడ్యాల్, వేముల, రాణిపేట, చిల్వేర్ తదితర గ్రామాల్లో అధికారులు ఇంటింటి సర్వే చేశారు.

బాలానగర్ మండలంలో..

బాలానగర్, నవంబర్ 9: మండలంలోని గుండేడు, ఉడిత్యాల, సూరారం, గంగా ధీపల్లి, మోతీగణపూర్‌లో తాసీల్దార్ శ్రీనివా స్‌రెడ్డి, ఎంపీడీవో అనిల్‌కుమార్‌రెడ్డి, సూపరింటెండెంట్ రాజశేఖర్ శనివారం సర్వే నిర్వ హించారు.

సర్వేకు సహకరించాలి

దేవరకద్ర, నవంబర్ 9: సమగ్ర కుటుంబ సర్వేకు ప్రతి ఒక్కరూ అధికారులకు సహకరించాలని మండల ప్రత్యేక ధికారి నరేందర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో సర్వేను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, గ్రామ కార్యదర్శి సీతానాయక్ తదితరులు ఉన్నారు.

నవాబుపేట మండలంలో..

నవా బ్‌పేట, నవంబర్ 9: మండలంలోని అన్ని గ్రామాల్లో శనివారం సర్వే సిబ్బంది ఇంటింటికి తిరిగి వివరాలు సేకరించారు. మండల వ్యాప్తంగా 88 మంది సిబ్బంది ఒక్కొక్కరు 5నుంచి 10ఫారాలు మాత్రమే పూర్తి చేశారు. మొత్తం 645 కుటుం బాలను సర్వే చేసినట్లు తాసీల్దార్ శ్రీనివాస్ తెలిపారు. మండల ప్రత్యేకాధికారి శంకరయ్య, డీటీ గాయత్రి సర్వేను పర్య వేక్షించారు.

వివరాలు నమోదు చేయాలి

మూసాపేట, నవంబర్ 9: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో వివరాలను తప్పుల్లేకుండా నమోదు చేయాలని మండల పత్యేకా ధికారి రాధా రోహిణిసూచించారు. శనివారం మూసాపేట, సంకలమద్దిలో కుటుంబ సర్వేను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణయ్య, పంచాయతీ కార్యదర్శి మహేందర్ పాల్గొన్నారు.

మక్తల్ మండలంలో..

మక్తల్, నవంబర్ 9 : కుటుంబ సమగ్రసర్వేలో తప్పులు లేకుండా చేప ట్టాలని ప్రత్యేకాధికారి జాన్ సుధాకర్ అన్నారు. శనివారం పట్టణంలో సర్వేను ప్రత్యేకా ధికారి తనిఖీ చేశారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్లు తదితరులు ఉన్నారు. అలాగే ఎంపీడీవో రమేశ్ సత్యారం, భూత్పూర్, గుడిగండ్లలో సర్వేను పరి శీలించారు.

సర్వే సమగ్రంగా నిర్వహించాలి

ఊట్కూర్, నవంబర్ 9 : కుటుంబ సర్వేను సమగ్రంగా నిర్వ హించాలని ఎంపీడీవో ధనుంజయ గౌడ్‌అన్నారు. శనివారం మండలంలోని మొగ్దుంపూర్, బిజ్వారం, కొత్తపల్లి, అవుసలోనిపల్లి, పులిమామిడి ఊట్కూర్‌లో పర్యటించి సర్వే తీరును పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీవో రాజు, సీనియర్ అసి స్టెంట్ రాఘవేంద్రారెడ్డి పాల్గొన్నారు.

ధన్వాడ మండలంలో..

ధన్వాడ, నవంబర్ 9 : మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో శనివారం కుటుంబ సర్వేను ఇంటింటికి వెళ్లి వివరాలను సేకరించారు. మండలంలోని శనివారం ధన్వాడలో వివిధ కాల నీల్లో వివరాలను సేకరించారు. సర్వేలో ఎంపీడీవో సాయిప్రకాశ్, ఎంపీవో వెంకటేశ్వర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మరికల్ మండలంలో..

మరికల్, నవంబర్ 9 : సమగ్రకుటుంబ సర్వే శనివారం రోజు మండల కేంద్రంలో ప్రారంభమైంది. కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ బెన్ షాలం పరిశీలించారు. ఆయా గ్రామాల్లో ఎన్యుమరేటర్లు కుటుంబ సభ్యుల ద్వారా వివరాలు సేకరిస్తున్నారు. శనివారం అప్పంపల్లిలో తాసీల్దార్ జమీల్ కులగణనను పరి శీలించారు.

కుటుంబ వివరాలను తెలిపిన మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి

మక్తల్, నవంబర్ 9 : కుటుంబ సర్వే వివరాలను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి శనివారం ఎన్యుమరేటర్‌కు తెలిపారు. సర్వేలో భాగంగా పట్టణంలో ఏడో వార్డులో ఎమ్మెల్యే నివాస గృహానికి ఎన్యుమరేటర్ సునంద వెళ్లి కుటుంబసభ్యుల వివరాలను నమోదు చేయించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సర్వేలో అధికారులకు సహకరించి తమ కుటుంబ వివరాలను తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్ తదితరులు ఉన్నారు

ప్రభుత్వ సహకారంతోనే సదర్ ఉత్సవాలు

నారాయణపేట, నవంబర్ 9 : జిల్లా కేంద్రంలో సదర్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని, యాదవులందరూ కలిసికట్టుగా ఉత్సవాలను జరుపుకోవాలని ఆర్డీవో రాంచందర్, మాజీ డీసీసీ అధ్య క్షుడు శివకుమార్‌రెడ్డి తెలిపారు. శనివారం పట్టణంలోని సిటిజన్ క్లబ్ ఆవరణలో సదర్ నిర్వహణ కమిటీ, అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో సదర్ సన్నాహక సదస్సు నిర్వ హించారు. అనంతరం శివకుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. ఉత్సవాలను ప్రభుత్వ పరంగా చేయాలని నిర్ణయించడంపై సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డీఎస్పీ లింగయ్య, డీపీఆర్‌వో రషీద్, రఘువీర్‌యాదవ్, సత్యయాదవ్, గోపాల్‌యాదవ్ పాల్గొన్నారు.

గాయకుల ఎంపికకు స్పందన

పాల మూరు, నవంబర్ 9: జిల్లా కేంద్రంలోని రెడ్‌క్రాస్ భవనంలో శనివారం 'నూరేళ్ల నా ఊరు– నా గేయ కావ్యం' కార్యక్రమానికి గాయకుల ఎంపిక నిర్వ హించారు. న్యాయనిర్ణేతగా రచయిత వరంగల్ శ్రీనివాస్ హాజరై మాట్లా డారు. రాబోయే తరాలకు విలువైన చరిత్రను అందించాలనే ఉద్దేశంతో 243 చరణాల గేయకావ్యాన్ని 243 మందితో పాడించి జానపద కళారంగంలో నూతన ఒరవడి సృష్టించడమే కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. అనంతరం జిల్లా కళాకారులను శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రవిశంకర్, జయప్రకాశ్, జక్కగోపాల్, రేలారే ప్రసాద్, డప్పుస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఒంటిపూట బడుల నిర్ణయం సరికాదు

నారాయణపేట, నవంబర్ 9 : కులగణన సర్వే కోసం ప్రభుత్వ టీచర్లను కేటా యించి ఒంటిపూట బడులు నిర్వహించాలన్న ప్రభుత్వ నిర్ణయం సరికాదని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కిరణ్ అన్నారు. శనివారం పట్టణంలోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయులు సర్వే విధులు నిర్వర్తించాలని తీసుకున్న నిర్ణయంతో విద్యపై తీవ్ర ప్రభావం పడుతుందన్నారు. ఏకోపాధ్యాయ పాఠశాలల్లో విద్యార్థులు మరింత నష్టపో తారని తెలిపారు. షిఫ్ట్ పద్ధతిలో అయినా రొటేట్ చేసి పూర్తిస్థాయిలో పాఠశాలలు నడపాలని కోరారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్య క్షుడు నరసింహ, పవన్, భానుప్రకాశ్, అనిల్ పాల్గొన్నారు.

ఘనంగా ఆశ్రమ వార్షికోత్సవం

నారాయణపేట టౌన్, నవంబర్ 9 : నారాయణపేట పట్టణ శివారులోని పడి గిమూరి రోడ్‌లో ఉన్న మాణికేశ్వరీ మాత ఆశ్రమం 6వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాణికేశ్వరీ మాత నాగ సింహాసనానికి పాదపూజ, గాయత్రి యజ్ఞం, మహామంగళ హారతి, భజన, తీర్థప్రసాద వితరణ చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో శివరాంరెడ్డి, వాల్వేకర్ నికేతన్, శ్రీనివాస్, విట్టల్ చిల్లాల్, దశరథ్, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రసాభాసగా.. జీహెచ్‌ఎంల కౌన్సిల్ సమావేశం

సంఘం నాయకులతో వాదనకు దిగిన జీహెచ్‌ఎంలు

మహబూ బ్‌నగర్ విద్యావి భాగం, నవంబర్ 9 : తెలంగాణ గజిటెడ్ ప్రధా నోపా ధ్యా యుల సంఘం జిల్లా కౌన్సిల్ సమా వేశం రసాభాసగా మారింది. శనివారం మహబూ బ్‌నగర్‌లోని ఆర్వీఎం హాల్‌లో నిర్వ హించిన సమా వేశంలో సంఘం సభ్యులు నాయకులపై తీవ్ర అసహనం, ఆగ్రహం వ్యక్తం చేశారు. సంఘంలో ఉన్నవారి నిర్లక్ష్యం కారణంగానే పాలమూరు జిల్లాకు చెడ్డపేరు వచ్చిందని మహిళా జీహెచ్‌ఎంలు విమర్శించారు. 11మంది జీహెచ్‌ఎంలు సస్పెండ్ అయ్యారంటే ఇంతకంటే మాయనిమచ్చ ఇంకేం కావాలని ప్రశ్నించారు. సంఘంలో అన్ని స్థాయిల్లో మహిళలు, పురుషులకు సమానంగా హోదాలు ఉండాలన్నారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ.. కలిసికట్టుగా ఉంటేనే సమస్యలను పరిష్కరించుకోగలమనే విషయాన్ని గుర్తించాలని కోరారు. సభ్యులు సమయం కేటా యిస్తేనే సంఘం మరింత బలోపేతం అవుతుందన్నారు. కార్యక్రమాల్లో రాష్ట్ర అధ్యక్షుడు రాజాభాను చంద్రప్రకాశ్, కోశాధికారి తుకారం, రంగారెడ్డి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కృష్ణయ్య, గిరి ధీగౌడ్, చంద్రమోహన్‌రెడ్డి, వెంకట్రామారెడ్డి పాల్గొన్నారు.

జీహెచ్‌ఎం జిల్లా కార్యవర్గం ఎన్నిక

నారాయణపేట రూరల్, నవంబర్ 9 : జీహె చ్‌ంల జిల్లా కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. మహబూ బ్‌నగర్‌లో ఆర్‌వీఎం సమావేశ మందిరంలో నిర్వ హించిన ఈ ఎన్నికల్లో నూతన అధ్యక్షుడిగా ముడుమాల్ జీహెచ్‌ఎం నిజా మధీన్, ప్రధానకార్యదర్శిగా నిడ్జింత జీహె చ్‌ం ఆంజనేయులు, కోశా ధికారిగా జీహెచ్‌ఎం బాలాజీ, రాష్ట్ర కౌన్సిలర్లుగా శంకర్‌నాయక్, సత్యనారాయణసింగ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఎన్నికల అధికారులుగా కృష్ణ,గిరి ధీలు వ్యవహరించారు. కార్యక్రమంలో జీహె చ్‌ంలు కృష్ణారెడ్డి, రామచంద్రచారి, శేఖరయ్య, గౌరమ్మ, కుసుమ, భారతి, చంద్రకళ, నాగరత్నం, గోవర్ధన్ పాల్గొన్నారు.

ఆలిండియా సౌత్‌జోన్‌కు ఎంపిక

సౌత్‌జోన్ ఖోఖో పోటీలకు ఎంపికైన విద్యార్థులు

ఊట్కూర్, నవంబర్ 9 : మండలంలోని బిజ్వారం గ్రామానికి చెందిన నలు గురు విద్యార్థులు ఆలిండియా సౌత్‌జోన్ ఖోఖో క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. గ్రామానికి చెందిన కమలాకర్, అశోక్, సొనాలిక, నిఖిత చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ కళాశాలలో డిగ్రీ చదువుతున్నారు. శుక్రవారం పాలమూరు యూనివర్సిటీలో నిర్వహించిన ఖోఖోలో పాల్గొని ప్రతిభ కనబర్చారు. దీంతో విద్యార్థులకు తమిళనాడు సెంట్రల్ యూనివర్సిటీలో నిర్వహించే ఆలిండియా సౌత్‌జోన్ యూనివర్సిటీ పోటీల్లో పాల్గొనే అవకాశం దక్కింది. ఈ సందర్భంగా శనివారం జెడ్పీఉన్నత పాఠశాల ఉపా ధ్యాయుడు ఆనంద్ కృషిని మహేశ్‌గౌడ్, గ్రామస్థులు కొని యాడుతూ విద్యార్థులను అభినందించారు.

ఓటరు నమోదును సద్వినియోగం చేసుకోవాలి

మాగనూర్‌లో దరఖాస్తును పరిశీలిస్తున్న తాసీల్దార్

ఊట్కూర్, నవంబర్ 9 : ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అన్ని గ్రామాల్లో శనివారం బీఎల్ వోల ఆధ్వర్యంలో ప్రత్యేక ఓటరు నమోదు, సవరణ కార్యక్రమం నిర్వ హించారు. ఊట్కూర్, పగిడిమర్రి, ఓబ్లా పూల్, అమీన్ పూల్ గ్రామాల్లో తాసీల్దార్ చింతరవి పర్యటించి ఓటరు దరఖాస్తులను పరిశీలించారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, బీఎల్ వోలు తదితరులు పాల్గొన్నారు.

మాగనూర్ మండలంలో..

మాగ నూల్, నవంబర్ 9 : ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తాసీల్దార్ సురేశ్‌కుమార్, కృష్ణ తాసీల్దార్ దయాకర్ కోరారు. శనివారం ప్రత్యేక ఓటరు నమోదు కార్య క్రమాన్ని వారు పరి శీలించారు. 18ఏండ్లు ఉన్న ప్రతిఒక్కరూ ఓటరు నమో దు చేయిం చుకోవాలన్నారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం

మూసాపేట, నవంబర్ 9: మండలంలోని నందిపేటలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొను గోలు కేంద్రాన్ని శనివారం ఏపీఎం వెంక టాచారి స్థానిక రైతులతో కలిసి శనివారం ప్రారంభించారు. రైతులు కొను గోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసు కోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మీకాంత్‌రెడ్డి, శ్రీకాం త్‌రావు, శ్రీనివా స్‌రెడ్డి, నారాయణరెడ్డి, గాలెన్నయాదవ్, వెంకట్‌రెడ్డి, మహిళా సంఘం ప్రతిని ధులు తదతరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

మరికల్, నవంబర్ 9 : మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న సరస్వతి ఆలయ నిర్మాణానికి విరాళం అందజేశారు. శనివారం రిటైర్డ్ ఆర్మీ కుర్మయ్య ఆలయ కమిటీ సభ్యులకు 5.వేలు అందజేశారు.

11 నుంచి బాలకేంద్రంలో పోటీలు

నారాయణపేట టౌన్, నవంబర్ 9 : బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని బాలకేంద్రంలో ఈనెల 11 నుంచి 13వరకు మూడు రోజుల పాటు విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహిస్తున్నట్లు బాలకేంద్రం సూపరిం టెండెంట్ మహిపాల్‌రెడ్డి శనివారం ప్రకటనలో తెలిపారు. 8, 9, 10 తరగతులు చదివే విద్యార్థులకు నృత్యం, పాటలు, చిత్రలేఖనం తదితర పోటీలు ఉంటాయన్నారు. విజేతలకు 14వ తేదీన బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించే కార్యక్రమాలలో బహుమతుల ప్రధానం ఉంటుందన్నారు.

ఉరేసుకొని వివాహిత ఆత్మహత్య

నవాబ్‌పేట, నవంబర్ 9: మండలంలోని లోకిరేవుకు చెందిన ఎరుకలి శశికళ(26) వివాహిత కుటుంబ కలహాలతో ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు. ఎస్సై కథనం మేరకు.. శశికళ పెద్ద కూతురు శ్రవంతి రెండు నెలల కిందట అనారోగ్యంతో మృతి చెందింది. భర్త ఎరుకలి శివ కొంతకాలంగా తాగుడుకు బానిసగా మారాడు. కూతురు మృతిచెందడం, భర్త మద్యానికి బానిస కావడంతో జీవితంపై విరక్తి చెంది శనివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో చీరతో ఫ్యాన్‌కు ఉరేసుకొంది. శశికళ అక్క సరళ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడ